జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :20 పేజీలు 8 వెల : 5 శనివారం 11 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489



2లో..

## మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు



నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్ లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు నాయుడు

# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం

- ముంబై తరహాలో విశాఖ అభివృద్ది
- రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులు
- 2028 నాటికి దేశంలో ఒక ప్రత్యేక సిటీగా వైజాగ్
- 15ఏళ్ల సిఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలే
- రూరల్, అర్బన్ పంచాయితీల ఏర్పాటుకు నిర్ణయం
- కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు వివరణ

2లో..

15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకి ఆదాయం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలని అందిపుచ్చుకున్నారని చెప్పారు. ఎద్దులతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎక్కడా లేదని చెప్పారు. పవర్ ఆఫ్ బుల్స్ చాటుతూ.. 5 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. నందగోకులం సేవ్ ది బుల్ అనే నినాదం ఎంతో విశిష్టమైందని చంద్రబాబు గుర్తు చేశారు. నందగోకులం లైఫ్ స్కూల్లో పేద పిల్లలకి చదువులు చెబుతున్నారని చెప్పారు. సామాన్య పిల్లలని అనితరసాధ్య వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజం వల్ల పైకొచ్చిన వారు సమాజానికి డబ్బు ఇవ్వడం కాదు. పిల్లలకి అన్ని సదుపాయాలు కల్పించి, బెస్ట్ సిటిజన్స్‌లా తయారు చేయాలని ఆయన సూచించారు. చింతా శశిధర్ ఫౌండేషన్ ది బెస్ట్ స్కూల్ నడుపుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.



2లో..

# రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు

ఓర్వకల్లులో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రాజెక్టు

పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణం

గేమ్ చేంజర్‌లా టూరిజం పాలసీ

కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏపి అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు.



## అఫ్గన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

2 లో



## ఫిలిప్పిన్స్‌లో భారీ భూప్రకంపనలు

2 లో



2లో..

## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని



2లో..

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే

జుబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



2లో..

## ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

డ్రగ్స్‌ముఠా నుంచి 3కోట్ల హవాలా డబ్బు పట్టివేత



2లో..

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు

భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా

రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది.

## పిల్లల్ని పండగ చేసుకోనివ్వండి

దిల్లీ: ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణహితమైన



బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు.కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి తెలియజేశారు.



## హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటి సిఎం

హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్: హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం



అమరావతి: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు.అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజినరీ సిఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం



అమరావతి: మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివ్రద్దికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రాడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ప్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. టూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దానికోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

## మరియా కొరీనాను వరించిన
# నోబెల్ శాంతి

స్వీడన్:ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత
పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వం ద్వంగా తొసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా– హమాస్ యుద్దవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

## అఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

న్యూఢిల్లీ: అఫ్ఘాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అయితే, అఫ్ఘాన్ కేంద్రంగా చేసుకుని తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదుల తీరుతో సహనం నశించి ప్రతి దాడి చేస్తు?న్నామని పాక్ పేర్కొనడం గమనార్హం. పాక్ దాడులపై అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ స్పందించారు. 'సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాలపై దాడులు జరిగినట్టు తెలుస్తోంది. పాక్ తప్పు చేస్తోంది. దాదాపు 40 ఏళ్ల తరువాత అఫ్ఘానిస్థాన్‌లో శాంతి నెలకొంది. అభివృద్ధి కనిపిస్తోంది. ఈ సమయంలో మా ధైర్యసాహసాలను పరీక్షించే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ఏం జరుగుతోందో రష్యా, అమెరికా, నాటోలను వెళ్లి అడగొచ్చు. అఫ్ఘాన్‌తో గేమ్స్ వద్దని వారు చెబుతారు' అని ముత్తకీ వార్నింగ్ ఇచ్చారు. సీమాంతర ఉగ్రవాదం అంశంలో గత కొన్ని నెలలుగా పాక్, అఫ్ఘానిస్థాన్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం భారత్‌కు దౌత్య బంధాలు మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నించడం పాక్‌కు కంటగింపుగా మారింది. ఈ క్రమంలోనే సీమాంతర దాడులకు దిగొద్దంటూ పాక్‌ను అఫ్ఘాన్ మంత్రి హెచ్చరించారు. ఇలాంటి చర్యలతో సమస్యలు పరిష్కారం కావని హెచ్చరించారు. ఇక అఫ్ఘానిస్థాన్ సౌర్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి తాము పూర్తి మద్దతు ఇస్తామని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ముత్తకీకి భరోసా ఇచ్చారు.



# ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

హైదరాబాద్: రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ మరో ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించి రూ.3 కోట్ల హవాలా డబ్బును ముంబయిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న దగ్గారం ప్రజాపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్ మనీ లాండరింగ్ చేస్తున్న కింగ్‌పిన్ దర్గారం ప్రజాపతిని ఈగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో రూ.3 కోట్ల హవాలా డబ్బును ఈగల్ బృందం స్వాధీనం చేసుకుంది. నైజీరియా డ్రగ్ క్యారంటెల్‌కు డబ్బు సరఫరా చేసిన నెట్వర్క్‌ని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

# ఫిలిప్పీన్స్‌లో భారీ భూప్రకంపనలు



న్యూఢిల్లీ:ఫిలిప్పీన్స్‌లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూ ప్రకంపనల తీవ్రత రిక్టార్ స్కేలుపై 7.4 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం ఫిలిప్పీన్స్ దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. మిండనావోలోని కోస్టల్ ఏరియాలోనూ వరసగా భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వాటి తీవ్రత రిక్టార్ స్కేలుపై 2.6 మాగ్నిట్యూడ్, 4.9 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. భూప్రకంపనలకు ముందు 'ది పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్' ఫిలిప్పీన్స్‌కు సునామీ హెచ్చరికలను జారీ చేసింది. 10 అడుగుల మేర అలలు ఎగసిపడే అవకాశం ఉందని తెలిపింది. అయితే, భూప్రకంపనలు రావటంతో సునామీ హెచ్చరికలను ఎత్తివేసింది. ప్రస్తుతం భూప్రకంపనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ వీడియోలో.. భూప్రకంనల కారణంగా రోడ్డుపై ఉన్న వాహనాలు, స్థంభాలపై ఉన్న తీగలు వేగంగా ఊగుతూ ఉన్నాయి. జనం వాహనాలు ముందుకు పోనివ్వకుండా రోడ్డుపైనే నిలిపేశారు. ఫిలిప్పీన్స్‌లో భూప్రకంపనల కారణంగా ఇండోనేషియాలోని తలౌద్ ఐలాండ్స్, నార్త్ సులవేసిలలో మైనర్ సునామీలు వచ్చాయి. మైనార్ సునామీల కారణంగా అలలు 3.5 సెంటీ మీటర్ల నుంచి 17 సెంటీ మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. ఈ విషయాలను ఇండోనేషియా ఎర్త్‌క్వాక్ అండ్ సునామీ సెంటర్ అధికారికంగా వెల్లడించింది.

# అక్రమాలు బయట పడతాయనే భయం

అనకాపల్లి:అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి జగన్ రావడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీరుపై విమర్శలు గుప్పించారు. అనకాపల్లిలో ఎంపీ రమేశ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుర్చీలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీకి వెళ్తే.. తాను సెల్యూట్ కొడతానని స్పష్టం చేశారు. ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌కి ప్రజా మద్దతు ఎలా ఉందో తెలుస్తోందని విమర్శించారు. గతంలో తమిళనాడులో ఒక్కరే గెలిచిన కరుణానిధి కూడా అసెంబ్లీకి వెళ్లారని గుర్తుచేశారు. గురువారం జగన్‌కి వచ్చిన జనం.. ఒక ఎమ్మెల్యే రోడ్ షో చేసిన కూడా వస్తారని ఎద్దేవా చేశారు. పీపీపీ విధానంలో ఏపీలోని 17 కాలేజీలను నిర్మిస్తే, తన అవినీతి బయటపడుతోందని జగన్ భయపడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండి జగన్ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశారో.. ప్రతిపక్షంలో ఉండి కూడా అలాగే వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై జగన్‌కి కనీస అవగాహన లేదని ఎంపీ రమేశ్ ఆక్షేపించారు. దేశంలో గుజరాత్, యూపీ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే.. జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా పారిశ్రామికవేత్తలకు మెయిల్ పంపించి జగన్ అండ్ కో బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యదీక్షతతో ఏపీని అభివృద్ధి చేసి తీరుతామని ఉద్ఘాటించారు. జగన్‌కి ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. దేనికైనా సమాధానం చెప్పడానికి కూటమి పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని, చర్చకు రావాలని ఎంపీ రమేశ్ సవాల్ విసిరారు. ఒక్కసారైనా అసెంబ్లీకి వెళ్తే జగన్‌కు సెల్యూట్ చేస్తా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైఎస్ జగన్ భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు.. పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్లు పోయినా ఇంకా జగన్ మారలేదన్నారు.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. గుజరాత్‌లో విజయవంతంగా నడుస్తున్న పిపిపివిధానాన్ని కూటమి ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తుందన్నారు.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్



హైదరాబాద్: బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శిం చారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు.ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

హైదరాబాద్:హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.

## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

### బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని



హైదరాబాద్:బీసీ రిజర్వేషన్ల అంశంలో అసుల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయండి: కోట్ల సుజాతమ్మ




**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తెలియజేశారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని టి.డి.పి కార్యాలయంలో కూటమి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు వస్తున్న సందర్భంగా మండలంలోని టి.డి.పి నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లా స్వామి ఆకస్మికంగా మరణించాడు వారి కుటుంబానికి డోన్ నియోజవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి సతీమణి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ రెహమాన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం శుక్రవారం సభలో

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మనం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.
దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు.మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ రోజుల్లో చాలామంది అధిక బరువు తో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, తీపి వినియోగించడమేనని పేర్కొన్నారు.తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసేవండే, విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని30 ఏళ్లు దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.
ఆకట్టుకున్న హెచ్ఎం పాట:కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఆర్థిక ఇబ్బంది ఉన్నా అనారోగ్యంతో భాధపడి ఆసుపత్రి లో చికిత్స తీసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శుక్రవారం నంద్యాల బొమ్మలసత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామానికి చెందిన గజ్జల నాగశేషులుకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 8.50 లక్షల చెక్కును భాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనసున్న మారాజు అని, పేద రోగులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేస్తూ అండగా ఉంటున్నారని, భాధితులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతులుగా ఉండాలని ఆమె కోరారు.

# కష్టానికి ఫలితం దక్కింది

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి-**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన దేశం సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి తమ ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం సుధాకర్ రెడ్డికి పార్టీలో ఉన్న ప్రాధాన్యతను, రాజకీయ వర్గాల్లో ఆయనకున్న బలమైన పట్టును స్పష్టం చేసింది.అభినందనల వెల్లువ: కేక్ కటింగ్ తో అభిమానంరాష్ట్ర కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి నియామకం ఆయన నిబద్ధతకు, కష్టానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్దకు, కార్యాలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు తమ ఆనందాన్ని పంచుకున్నారు. సుధాకర్ రెడ్డి సమక్షంలో వారు కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ గౌరవాన్ని ప్రకటించారు. ఈ సందేశం ఒక వ్యక్తిగత విజయం మాత్రమే కాక, వైఎస్సార్సీపీ అధినాయకత్వం సుధాకర్ రెడ్డి పై ఉంచిన నమ్మకానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.
రాజకీయ కోణం: పార్టీలో కీలక పాత్రకు సంకేతం
దేశం సుధాకర్ రెడ్డి నియామకం వైఎస్సార్సీపీలో ఆయన కీలక పాత్ర పోషించబోతున్నారనే రాజకీయ సంకేతాలను బలంగా ఇచ్చింది. రాష్ట్ర కార్యదర్శి పదవి పార్టీ సంస్థాగత బలోపేతంలో, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అత్యంత ముఖ్యమైనది. గతంలో పార్టీకి చేసిన సేవలు, క్షేత్ర స్థాయిలో ఆయనకున్న అనుభవం, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పట్ల ఆయనకున్న విశ్వసనీయత ఈ ఉన్నత పదవికి దారి తీశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
యువతలో, సామాన్య కార్యకర్తలలో సుధాకర్ రెడ్డికి ఉన్న ఆదరణ, పార్టీని మరింత ముందుకు నడిపించడానికి ఉపకరిస్తుందని శ్రేయోభిలాషులు గట్టిగా నమ్ముతున్నారు. ఈ సన్మానం, అభినందనల పరంపర సుధాకర్ రెడ్డి రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరింత చురుకైన పాత్ర పోషించడానికి మరింత ప్రేరణ, బలం ఇస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
భవిష్యత్తుపై దృష్టి:
రాష్ట్ర కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి పార్టీ అజెండాను,
లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లేందుకు తనవంతు కృషి చేస్తారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో వైఎస్సార్సీపీ మరింతగా ప్రజాభిమానాన్ని చూరగొంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి కూడా ఈ సందర్భంగా మాట్లాడి, పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


# మహిళలు మనోధైర్యంతో ముందడుగు వేయాలి

**రాయచోటి ,అక్టోబర్ 10: (ఉదయం ప్రతినిధి )**




మహిళలు ప్రతి చిన్న విషయానికి నిరుత్సాహపడకుండా, జీవన పోరాటంలో మనోధైర్యంతో ముందడుగు వేయాలని జిల్లా మహిళా సోషల్ కౌన్సిలర్ ఫిమా అంజుమ్ సూచించారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని-శ్రీ షిర్డి సాయి మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల పట్ల జరిగే అన్యాయాలు. అక్రమాలను ఏ విధంగా ధైర్యంగా ఎదురుకోవాలి, మహిళా సాధికార ఎలా సాధించాలి అని అంశాలపై విపులంగా వివరించారు అన్నమయ్య జిల్లా లో కేంద్ర ప్రభుత్వం ఆధారంగా ఏర్పాటు చేసి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సోషల్ కౌన్సిలర్. ఫిమా అంజుమ్ , పారా లీగల్ సభ్యులు కలిసి స్పష్టంగా వివరించడం జరిగింది. ఇందులో ముఖ్య పోష్ యాక్ట్ 2013 – లైంగిక వేధింపులు పని ప్రదేశంలో ఎదురు కున్నప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి, వాటిని చాకచక్యంగా ఎలా పరిష్కరించుకోవాలి అనే సూచనలను తెలియజేశారు. విక్టిమ్ – కంపెన్సేషన్ ఎలా వాడుకోవాలి అని ఎవరికీ వర్తిస్తుంది' వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు పెళ్లి తర్వాత మానసికంగా, శారీరకంగా ఎదుర్కొనే సమస్యలను ఎలా పరిష్కారం చేసుకోవాలో వివరించారు మొబైల్ యొక్క ఉపయోగాలు వాటిని ఎలా టెక్నాలజీ పరంగా వాడుకోవాలి, కేరీర్ పట్ల ఫోకెన్ పెంచుకొని ఉన్నత చదువులకు నాంది పలకాలి, మహిళ సాధికారిత అంటే తన సొంత నిర్ణయాలను తను ధైర్యంగా ఎంచుకొని ముందుకి నడవడం అని వెల్లడించారు. మహిళల
జీవనోపాధి కోసం విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని చాకచక్యంగా ఓడిసి పట్టుకొని ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. తగిన వసతులను ఏర్పాటు చేసిన షిర్డి సాయి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపక బృందానికి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ బసమ్మ తదితరులు పాల్గొన్నారు.మహిళా సదస్సులో మాట్లాడుతున్న జిల్లా మహిళా కమిషన్ సభ్యురాలు అంజుమ్

## ప్రధానమంత్రి శ్రీశైల పర్యటనను విజయవంతం చేయండి




**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. పర్యటన సమయంలో గ్రీన్ రూమ్లో ప్రధానమంత్రి కార్యాలయంలో లభించే సదుపాయాలు సమానంగా ఉండేలా పంచాయతీరాజ్ ఇంజినీర్లు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించి, అంబులెన్స్లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ అధికారులను ఆమె ఆదేశించారు. భ్రమరాంబ గెస్ట్ హౌస్ మరియు దేవస్థాన పరిధిలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే పర్యటన ప్రాంతం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టి, శుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అధికారులను సూచించారు. పార్కింగ్ స్థలాలు, బారికేడింగ్, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల సమన్వయం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని పూర్తి చేయాలన్నారు. ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించి, రోజువారీ పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఇది జిల్లాకు గౌరవకరమైన, ప్రతిష్ఠాత్మకమైన పర్యటన అని... శ్రీశైల దేవస్థాన పవిత్రతకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులను కార్మిక సంక్షేమ బోర్డులో చేర్చేందుకు గల అవకాశాలను పరిశీలిస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం ఆయనను కలిసి జర్నలిస్టులను కార్మిక సంక్షేమ బోర్డులో చేర్చాలని చేసిన విజ్ఞప్తిపై ఆయన సానుకూలంగా స్పందించారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే విలేకరులు నిర్దిష్టమైన సదుపాయాలు ఆదాయాలు లేని పరిస్థితులలో పనిచేస్తున్నారని వారికి అసంఘటితరంగా కార్మికులు పొందే సదుపాయాలు కల్పించేందుకు వీలుగా కార్మిక సంక్షేమ బోర్డులో చేర్చాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ చేసిన ప్రతిపాదన పై మంత్రి ఈ హామీ ఇచ్చారు.రాష్ట్రంలో జర్నలిస్టుల వేతనాల అమలు తీరుకు సంబంధించి జస్టిస్గురుభక్ష మాటిజియా సిఫార్సుల అమలు జరుగుతున్న తీరుతన్నులను పర్యవేక్షించేందుకు వీలుగా త్రైపాక్షిక కమిటీ ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కార్మిక శాఖ మంత్రిని కలిసిన ప్రతినిధి వర్గంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు నాయకులు ఖాన్ తదితరులున్నారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# నంద్యాల జిల్లా ఎస్ పిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఈ నెల 16 వ తేదీ నంద్యాల జిల్లా శ్రీశైలం పుణ్య క్షేత్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనపై నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చర్చించారు.
శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్ పి కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిచారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన విజయవంతం చేసేందుకు చర్చించారు. నంద్యాల జిల్లాలోని కొన్ని సమస్యలు కూడా జిల్లా ఎస్ పి దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు.

## గోస్పాడు మౌలాలి స్వామి తిరునాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా మండల కేంద్రమైన గోస్పాడులో శుక్రవారం ఘనంగా జరిగిన మౌలాలి స్వామి తిరునాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ద్వారం వీరారెడ్డి ఆహ్వానం మేరకు గోస్పాడు మౌలాలి స్వామి తిరునాలలో ఎంపీ శబరి పాల్గొని టీడీపీ, బిజెపి, జనసేన నాయకులను కలుసుకొని మీది మాది, మనందరి మంచి ప్రభుత్వం ఉమ్మడి ప్రభుత్వం అని, అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని, ఉమ్మడి మంచి ప్రభుత్వంను ప్రజలు దీవించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## నంద్యాల జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా కొల్లా బత్తుల కార్తీక్..

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రస్తుత నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీగా బదిలీ. నంద్యాల జిల్లా కొత్త జాయింట్ కలెక్టర్ గా కొల్లాబత్తుల కార్తీక్ నియమితులు కావడం జరిగింది

## “నంద్యాల జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎన్ ఎండి ఫిరోజ్”

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల పట్టణం గుర్రాలపేటలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్%-14 &% అండర్%-%17 బాల, బాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనఎండిఫిరోజ్ హాజరై తన చేతుల మీదుగా పోటీలను ప్రారంభించారులిఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, ధైర్యం టీం వర్క్ అలవరచుకునేందుకు మంచి అవకాశం లభిస్తుందన్నారు. నంద్యాల క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇస్తూ, నంద్యాల క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, టీడీపీ నాయకులు గోవింద నాయుడు,అఫ్జల్ భాష, రీజనల్ ఉర్దూ డైరెక్టర్ హస్మొద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శారీరక విద్యా ట్రైనర్లు క్రీడా విద్య శాఖ అధికారులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల బొంతలా వీధి నందు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల పట్టణంలోని 09వ వార్డు బొంతల వీధి నందు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ హాజరై తన చేతులా మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ కార్డును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ కార్డ్ వల్ల రేషన్ సమాచారం మన మొబైల్ లోనే చూసుకోవచ్చు నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో ఎప్పటికప్పుడు మనం తెలుసుకోవచ్చు అని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, టీడీపీ నాయకులు బోయ రామకృష్ణ, గోవిందా నాయుడు, కరీముల్లా, రవి కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాంసం కోసం మరీ ఇంతలానా..



**విజయవాడ:** న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులు వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాంసం వినియోగాన్ని తగ్గించాలని స్థానికులను అధికారులు ఆదేశించారు. అలాగే మాంసం దుకాణాలను కూడా తాత్కాలికంగా మూసివేయాలని విజయ వాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే న్యూరాజరాజేశ్వరిపేటలోని ఎక్కువ మంది ఆదివారం రోజున సమీపంలోని ప్రాంతాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేసిన పరిస్థితి. ఆదివారం మాంసం తినడం అలవాటు కావటంతో ఆదేశాలు ఉన్న కూడా.. వాటిని పక్కనబెట్టి మాంసం కోసం పొరుగున ఉన్న ప్రాంతాలకు క్యూ కట్టారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమై నప్పుడు పరిష్కారం కోసం ఓపిక అవసరం. అదే ఆరోగ్యానికి సంబంధించిన విషయమైతే ప్రభుత్వం, అధికారుల సూచనలు పాటించడం తప్పనిసరి. కరోనా సమయంలో ప్రజలంతా ఈ ఆదేశాలను తు.చా తప్పకుండా పాటించారు. ఎందుకంటే ప్రజారోగ్యానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వంతో కలిసి పౌరులు పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయి. అయితే విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో మాత్రం విచిత్రమైన పరిస్థితి నెలకొంది. అధికారులు ఆదేశాలు జారీ చేసినా, ముందస్తుగా హెచ్చరించినా జనం మాట వినని పరిస్థితి. ఆదివారం చికెన్ మార్కెట్ల వద్ద పరిస్థితిని గమనిస్తే ఈ విషయం వెల్లడైంది. న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులు వెలుగుచూడటంతో ప్రభుత్వం, అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు మాంసం వినియోగం తగ్గించాలని సూచించారు. అలాగే న్యూరాజరాజేశ్వరిపేటలో మాంసం దుకాణాలను మూసివేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆదేశించారు. దీంతో ఆదివారం రోజున న్యూరాజరాజేశ్వరిపేటలోని మాంసం దుకాణాలను మూసివేశారు. అయితే స్థానికులు మాత్రం పొరుగున ఉన్న ప్రాంతాలకు వెళ్లి మరీ మాంసం కొనుగోలు చేయడం గమనార్హం. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ చాలా మంది.. అజిత్ సింగ్ నగర్, నున్న, ఇతర సమీప ప్రాంతాల్లోని చికెన్, చేపల దుకాణాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేశారు. ఆదివారం కావటం.. సెలవు రోజున నాన్ వెజ్ వంటకాలు తినడం అలవాటు కావటంతో సమీప ప్రాంతాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేశారు.

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలతో న్యూ రాజరాజేశ్వరిపేటలోని చికెన్ దుకాణాలు, రెస్టారెంట్లు, కర్రీపాయింట్లు, టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు మూసివేశారు. ఒకటిన్నర కిలోమీటర్ల పరిధి మేరకు దుకాణాలను మూసివేశారు. అయితే స్థానికులు మాత్రం పొరుగున ఉన్న ప్రదేశాలకు వెళ్లి చికెన్, మటన్, చేపలు, బీఫ్ కొనుగోలు చేయడం గమనార్హం. అయితే డయేరియా బారిన పడిన కుటుంబాలు మాత్రం ఈ విషయంలో అధికారుల ఆదేశాలను తప్పకుండా పాటిస్తున్నాయి. డయేరియా బాధితుల ఆరోగ్యం క్రమంగా మెరుగుపరుతూ ఉండటంతో మాంసం వినియోగానికి ఆయా కుటుంబాలు దూరంగా ఉన్నాయి. మరోవైపు ఆదివారం అజిత్ సింగ్ నగర్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ చికెన్ సెంటర్లో.. 30 కిలోలు పాడైపోయిన మాంసం నిల్వ ఉండటాన్ని గుర్తించారు. అలాగే ఓ బిరియానీ సెంటర్లో పాడైపోయిన ఐదు కేజీల చికెన్, గోంగూర కూర, చట్నీ గుర్తించి ధ్వంసం చేశారు. నిర్వాహకులకు చలానా విధించారు.

# విశాఖపట్నానికి బుల్లెట్ రైలు రాకుండా అడ్డుకున్నారా..




**ఏపీ:** మీదుగా బుల్లెట్ రైలు ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి చెన్నైకు బుల్లెట్ రైలు రాబోతోందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది.. అయితే ఇటీవల ఏపీ మీదుగా వచ్చే ఈ బుల్లెట్ రైలు రూట్ అమరావతి మీదుగా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా ఓ ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి బుల్లెట్ రైలు విశాఖమీదుగా ప్లాన్ చేశారని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం సౌత్ కారిడార్ ప్లాన్ నుంచి విశాఖపట్నంను తొలగించి .. అమరావతి మీదుగా వెళ్లేలా చూడాలని కేంద్రానికి రిక్వెస్ట్ చేసినట్లుగా కొందరు ప్రచారం చేస్తున్నారు.

బుల్లెట్ రైలు విషయంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఈ ప్రచారంపై ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. 'బుల్లెట్ ట్రైన్ సౌత్ కారిడార్ ప్లాన్ నుంచి విశాఖను తీసేసి అమరావతిని పెట్టారని సోషల్ మీడియాలో ఒక వర్గం వారు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఈ తప్పుడు వార్తను ప్రచారం చేయడానికి అమరావతి మునిగిపోయినట్లు ఒక ఫేక్ ఫొటోను కూడా వాడారు. దురుద్దేశ్యంతో ఇలా తప్పుడు ప్రచారాలు చేయడం సబబు కాదు. వాస్తవానికి కేంద్ర సహకారంతో దక్షిణాది రాష్ట్రాలు కలుపుతూ ఒక ప్రతిపాదన సిద్ధమవుతున్నది. ఇందులో ఆయా రాష్ట్ర రాజధానుల కలిపే ప్రతిపాదన మాత్రమే ఉన్నది. హైదరాబాద్, అమరావతి, బెంగళూరు, చెన్నై ఈ కారిడార్ లో ఉంటాయి. అంతే తప్ప విశాఖను తీసేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. దురుద్దేశ్యంతో ప్రాంతీయ విభేదాలు సృష్టించాలనే తలంపుతో ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టడంపై చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయి' అంటూ హెచ్చరించారు.కేంద్రం దక్షిణాదిలో ఉన్న ఆయా రాష్ట్రాల రాజధానుల్ని కలుపుతూ బుల్లెట్ రైలు ప్రతిపాదనల్ని తీసుకొచ్చిందని.. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా ప్లాన్ చేసినట్లు క్లారిటీ ఇచ్చారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం విషయంలో విశాఖపట్నాన్ని తొలగించే అంశమే ఉత్పన్నం కాదని ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రచారాన్ని నమ్మొద్దని.. తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తప్పవన్నారు.

# రైల్వే స్టేషన్‌లో ఎయిర్‌పోర్ట్ రేంజ్‌లో రూమ్స్..



**రాజమహేంద్రవరం** రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం కొత్తగా విశ్రాంతి గదులు అందుబాటులోకి వచ్చాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, వేరే రైలు కోసం ఎదురు చూసేవారు ఇక్కడ సేద తీరవచ్చు. ఈ గదులను హోటల్ తరహాలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసింది. రాజమహేంద్ర వరం రైల్వే స్టేషన్ పశ్చిమ టర్మినల్ వైపు, ఒకటో ప్లాట్‌ఫామ్ దగ్గర జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ పైన ఈ గదులు ఉన్నాయి. ఇవి ప్రయాణికులకు బస చేయడానికి, అలసట తీర్చుకోవడానికి వీలుగా ఉంటాయి. ఈ గదులు ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి.. ఈ రెస్ట్ రూమ్స్‌లో ప్రయాణికులు హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్స్‌లో.. ఫ్యామిలీ ఎగ్జిక్యూటివ్ రూములు, డబుల్ బెడ్ రూములు, సింగిల్ బెడ్ క్యాబిన్లు, డార్మిటరీలు అద్దెకు తీసుకోవచ్చు. వీటిని గంటల చొప్పున ఆన్‌లైన్ లేదా ఫోన్ ద్వారా బుక్ (అద్దె ప్రాతిపదికన) చేసుకోవచ్చు. నేరుగా కౌంటర్లో కూడా బుక్ చేసుకోవచ్చు. ఇక్కడ ఫ్యామిలీ ఎగ్జిక్యూటివ్ రూములు రెండు ఉన్నాయి. డబుల్ బెడ్ రూములు మూడు, సింగిల్ బెడ్ క్యాబిన్లు ఐదు ఉన్నాయి. తొమ్మిది డార్మిటరీలు కూడా ఉన్నాయి. అన్ని గదుల్లోనూ ఎయిర్ కండిషనింగ్, వైఫై, టీవీ వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్ రూముల్లో టీవీ, కింగ్‌సైజ్ కాట్, సింగిల్ కాట్ బెడ్‌లు అందుబాటులో ఉన్నాయి. అలాగే సోఫా, టీపాయ్, సీటర్ సోఫా, రైల్ నీర్ వాటర్ బాటిల్, గ్లాసులు కూడా అందుబాటులో ఉంటాయి. అటాచ్డ్ వాష్‌రూమ్, వెస్ట్రన్ టాయిలెట్ (ఆధునిక మరుగుదొడ్లు) ఉన్నాయి. వాష్‌బేసిన్, వేడినీటి సౌకర్యం, బాత్ టవల్స్, బాడీ వాష్, షాపులు కూడా ఉంటాయి. ఈ గదుల నిర్వహణ బాధ్యతను ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించగా.. నిర్ణయించిన ధరల ప్రకారం గదులను అద్దెకు ఇస్తారు. 6, 9, 12, 24 గంటల చొప్పున అద్దెకు తీసుకోవచ్చు. ఒకవేళ ఎవరికైనా గదులు కావాలంటే.. వారు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. లేని పక్షంలో 0883-2941010 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు. నేరుగా కౌంటర్లో కూడా తీసుకోవచ్చు. ప్రయాణికులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# యూరియా కంటే ధర తక్కువ

ఆంధ్రప్రదేశ్‌లో యూరియా కొరత వ్యవహారం పొలిటికల్ హీట్ పెంచింది. ప్రభుత్వం యూరియా కొరత లేదంటే.. ప్రతిపక్షాలు మాత్రం రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని చెబుతున్నాయి. అయితే రైతులు ఇకపై యూరియా కోసం ఎదురు చూడకుండా, షాపుల దగ్గర గంటల తరబడి నిలబడకుండా సరికొత్త ఆలోచన చేసింది ప్రభుత్వం. రైతులకు యూరియా కష్టాల నుంచి బయటపడేసేందుకు నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. యూరియా బస్తాలను మోసుకెళ్లే పనిలేకుండా.. జస్ట్ అర లీటరు నానో యూరియా వాడితే సరిపోతుంది అంటున్నారు. కేవలం రూ.225కు కొనుగోలు చేయొద్దు.. ఇది పంటలకు పోషకాలను అందిస్తుంది. వరి, పత్తి వంటి పంటలపై నానో యూరియా పిచికారి చేయొచ్చంటున్నారు. రాష్ట్రంలో రైతులకు అవగాహన కల్పిస్తుండటంతో నానో యూరియా వాడకం బాగా పెరిగింది. నానో యూరియా వాడకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ఇది పైరుకు పోషకాలను అందిస్తుంది.. రైతులు దీనిని ఉపయోగించి మంచి దిగుబడి పొందవచ్చు.



వ్యవసాయానికి సంబంధించి శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడమని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు, అర లీటరు నానో యూరియాలో ఉంటాయంటున్నారు. యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30 శాతం వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా వృథానే (నీటిలో, భూమిలో కలిసి కాలుష్యం చేస్తుంది) అంటున్నారు. అదే నానో యూరియా కణాల పరిమాణం 32 నానో మైక్రాన్లు ఉంటుంది.. ఏకంగా 80 శాతం పైగా మొక్కకు చేరుతుంది అంటున్నారు.. నానో యూరియా వల్ల వృథా ఉండదు, కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందడానికి ఆలస్యం అవుతుంది. నానో యూరియా జస్ట్ అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే ప్రభావం చూపిస్తుంది అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక్క ఎకరాకి జస్ట్ అర లీటర్ నానో యూరియా చాలు.. దీన్ని లీటర్‌కు 4 ఎంఎల్ చొప్పున 120 లీటర్ల నీటిలో కలపాలని సూచిస్తున్నారు. దీనిని డ్రోన్ ద్వారా అయితే కనుక ఎకరానికి 350-400 ఎంఎల్ సరిపోతుంది.

యూరియా బస్తా (45 నుంచి 50 కిలోలు) ధర రూ.266 ఉండగా.. వ్యాపారులు రూ.100 అదనంగా వసూల చేస్తే మొత్తం రూ.366 పడుతుంది. రవాణా ఖర్చు నుంచి పొలంలో చల్లేందుకు కలిపి బస్తాకు మొత్తం ఖర్చు రూ.700 వరకు అవుతుంది. దీని బదులుగా నానో యూరియా అర లీటర్ రూ.225కే వస్తుంది.. బస్తాలు మోయాల్సిన పని కూడా లేదు. తక్కువ ఖర్చులోనే నాన యూరియాను ఉపయోగించొచ్చు. రైతులు ఉపయోగించే యూరియా గుళికల వల్ల మొక్కలు పచ్చగా అవుతాయి.. నానో యూరియా ఉపయోగిస్తే మొక్కలు పచ్చగా రావు. ఈ అపోహ వల్లే చాలామంది రైతులు నానో యూరియా ఉపయోగించడం లేదని శాస్త్రవేత్తలు అంటున్నారు. నానో యూరియాను పూత, గింజ దశలో పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు. నానో యూరియా, నానో జింక్ కూడా పిచికారీ చేసుకోవచ్చు అంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ ద్వారా నానో యూరియా వాడకంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నానో యూరియా వాడకం పెరిగిందంటున్నారు.

# నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్

## లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం
## సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది
## విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం
## పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం
## నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు నాయుడు

**నెల్లూరు:** సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ నేపథ్యంలో నందగోకులం లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అనంతరం విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సందర్శించారు. అలాగే.. విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్ట్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. నందగోకులంలో పశువుల పరిరక్షణ, లైఫ్ స్కూల్, ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించడం తనకు కొత్త ఎక్స్‌పీరియన్స్ అని చంద్రబాబు తెలిపారు. బొగ్గు, నీరు, సోలార్, గాలితో విద్యుత్ ఉత్పత్తి కాగా.. ప్రస్తుతం ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంటుందన్న సీఎం.. అందులో ఏపీ నెంబర్ వన్‌గా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల అంశాన్నీ సీఎం ప్రస్తావించారు. విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. వినూత్న ప్రయోగాలతో మూడు ప్రాజెక్టులను నెలకొల్పారు. మన రాష్ట్రంలో ఒంగోలు జాతి ఎద్దులు కనుమరుగయ్యాయి. కానీ, బ్రెజిల్‌లో ఒంగోలు జాతి బ్రీడ్‌ను ప్రపంచానికి అందించే పరిస్థితికొచ్చారు. 'నందగోకులం -సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనది. పేద విద్యార్థులను తీసుకొచ్చి నందగోకులం-లైఫ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం అన్నారు. 15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకి ఆదాయం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలని అందిపుచ్చుకున్నారని చెప్పారు. ఎద్దులతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎక్కడా లేదని చెప్పారు. పవర్ ఆఫ్ బుల్స్ చాటుతూ.. 5 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. నందగోకులం సేవ్ ది బుల్ అనే నినాదం ఎంతో విశిష్టమైందని చంద్రబాబు గుర్తు చేశారు. నందగోకులం లైఫ్ స్కూల్లో పేద పిల్లలకి చదువులు చెబుతున్నారని చెప్పారు. సామాన్య పిల్లలని అనితరసాధ్య వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజం వల్ల పైకొచ్చిన వారు సమాజానికి డబ్బు ఇవ్వడం కాదు. పిల్లలకి అన్ని సదుపాయాలు కల్పించి, బెస్ట్ సిటిజన్స్‌లా తయారు చేయాలని ఆయన సూచించారు. చింతా శశిధర్ ఫౌండేషన్ ది బెస్ట్ స్కూల్ నడుపుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. దగదర్తిలో ఎయిర్ పోర్టు, కృష్ణపట్నంకి సీ పోర్టు, నేషనల్ హైవే, రైల్వే కనెక్టవిటీలు వస్తాయని స్పష్టం చేశారు. 2047లో ప్రపంచంలోనే మనదేశం ఒక శక్తిగా ఎదగబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో మన ఏపీ మరింత శక్తిగా ఎదుగుతుందని వివరించారు. విశాఖలో రూ.87వేల కోట్లతో ఆర్టిఫిషియల్ సెంటర్ రాబోతుందని చెప్పారు. పేదలని బయటకి తీసుకువచ్చే బాధ్యత అందరూ తీసుకోవాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు

Postal Licence No. [illegible] 2018 - 2020
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్లాస్టిక్ కవర్లు అమ్మితే కఠిన చర్య తప్పవు : నగర పంచాయతీ కమిషనర్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



ప్లాస్టిక్ కవర్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని పలు తోపుడు బండ్లను, కిరాణా దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి వారిని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు అమ్మిన లేదా ఆ దుకాణంలో వాడిన దుకాణ ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, మేస్త్రీలు పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తాం.. మీ ఊరికీ వస్తున్నారా? జర జాగ్రత్త..!

**ఉదయం న్యూస్**



పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామ్.. అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారుసాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..

సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు.

# గ్రామాల్లో ఘనంగా పల్లె పండగ



**ఆత్మకూరు ఉదయం నుంచి ప్రతినిధి**

కొత్తపల్లి మండలంలో ఉన్న గ్రామాల్లో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమాలు ఎంపీడీవో మేరీ టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ మాజీ కన్వీనర్ నారపు రెడ్డి లు కలసి పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గుమ్మడాపురం, సింగరాజుపల్లి, శివపురం, గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఏ పీ ఓ విమలమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన గోకులం షెడ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని చిన్న గుమ్మడాపురం లో మౌలాలి, సింగరాజు పల్లి లో నక్క జయన్న, శివపురంలో అన్వర్ భాష, లక్ష్మీదేవి, కొత్తపల్లిలో శివకుమార్ లకు మంజూరైన గోకులం షెడ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గోకులం షెడ్ల ద్వారా గ్రామాల్లో ఉన్న పశువులకు గోవులకు రక్షణగా ఉండేందుకు గోకులం షెడ్లు ఉపయోగపడతాయి అన్నారు. మండలంలో గోకులం షెడ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు గోకులం షెడ్ నిర్మాణాలు చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ మాజీ మండల కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీరాములు కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ టిడిపి నాయకులు రామిరెడ్డి నాగేశ్వర గౌడ్ పలు శాఖల అధికారులు పలువురు ఉన్నారు.

## అనారోగ్య ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బద్వేలు టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం లోని వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురికి మంజూరైన 28,24,385 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బద్వేల్ టీడీపీ ఇన్చార్జి రితేష్ రెడ్డి గురువారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా పేదలు అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడకూడదని అభ్యర్థించిన ప్రతివారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తూ చంద్రబాబు నాయుడు పెద్ద మనసు చాటుకుంటున్నారని కొనియాడారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకున్న ధ్రువీకరణ పత్రాలతో సంప్రదిస్తే తప్పక సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు చేస్తామన్నారన్న విషయాన్ని రితేష్ రెడ్డి గుర్తు చేశారు.

# విద్యుత్ ఉద్యోగ కార్మికులు 13న చలో విజయవాడ జయప్రదం చేయండి



**పవర్ జేఏసీ వైస్ చైర్మన్ రామలింగారెడ్డి పిలుపు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కరించడంలో యాజమా న్యం మొండివైఖరి నిరసిస్తూ 13న విజయవాడలో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పవర్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కడపలో విద్యుత్తు డివిజనల్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యుత్ కాంటాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి. విద్యుత్ ఉద్యోగులకు కార్మికులకు అపరిమిత హెల్త్ పాలసీ ప్రవేశపెట్టాలి. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న

25000/– రూ వేతనం దాటని కార్మికులకు ఉద్యోగ భద్రత పర్మనెంట్ కనీస వేతనం ఇవ్వాలి. యాజమాన్యం మొండి వైఖరి విడనాడకపోతే 15 నుంచి నిరవధిక సమ్మె.

# ఇంటి పన్నులు ప్లాన్ అప్రూవల్ రుసుములు తగ్గించాలి.

**పేదలు నివసిస్తున్న కాలినీలలో వేలకు పన్నులు పెంచడం దుర్మార్గం.**

**పెంచిన పన్నులు తగ్గించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ 35 వార్డులలో పెంచిన ఇంటి పన్నులను, ప్లాన్ అప్రూవల్ రుసుములను తక్షణమే తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య లు డిమాండ్ చేసారు. శుక్రవారం పెంచిన ఇంటి పన్నులను, ప్లాన్ అప్రూవల్ చార్జీలు తగ్గించాలని మున్సిపల్ మేనేజర్ గారికి వినతి పత్రం ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ కాకముందు పేదలు నివసిస్తున్న కాలనీలైన మార్తోమ నగర్, గౌరీ శంకర్ నగర్, ఇన్సాఫ్ నగర్, జంగాల కాలనీ, రిక్షా కాలనీ, సుందరయ్య కాలనీ వంటి కాలనీలలో ఎటువంటి పన్నులు లేవని, బద్వేల్ మున్సిపాలిటీ అయిన తర్వాత పట్టణం, కాలనీల అభివృద్ధిలో భాగంగా 100 నుండి 500 వరకు ఇంటి పన్నులు చెల్లించేవారని, ప్లాన్ అప్రూవల్ చార్జీలు 1000 రూపాయలు నుండి 2000 వరకు ఉండేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1000 నుండి 20వేల వరకు ఇంటి పన్నులు పెంచడం, అదేవిధంగా ప్లాన్ అప్రూవల్ చార్జీలు 20వేల నుండి 30 వేల వరకు పెంచడం దుర్మార్గమని వారన్నారు.

మున్సిపాలిటీ ఏర్పడి 3 పాలక వర్గాలు నడుస్తున్న పన్నుల పేరుతో వేలకు వేలు వసూలు చేస్తూ అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. గత ప్రభుత్వంలో 130 కోట్లు మున్సిపల్ అభివృద్ధికి నిధులు ఇస్తే ఆ నిధులు ఖర్చు పెట్టడంలో పాలకవర్గం, మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని, వచ్చిన నిధులను వారికి అనుకూలమైన చోట్ల ఖర్చుపెట్టి అవసరం ఉన్నచోట పెట్టకుండా నిధులను దుర్వినియోగం చేశారని వారు అన్నారు.

నియోజకవర్గంలో అట్లూరు దగ్గర ఎస్.వెంకటాపురం తర్వాత బద్వేల్ మార్తోమా నగర్ పెద్ద కాలనీ అని ఆ కాలనీలో రోడ్లు వేయడంలో వివక్ష చూపారని, ఇప్పటికే పట్టణంలో, కాలనీలలో డ్రైనేజీ కాలువలు పూర్తిగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికి బద్వేల్ పట్టణం 35 వార్డులలో కొన్ని వార్డులు సముద్రంగా తలపిస్తుందని, వేలకు వేలాది రూపాయలు రాబట్టే పన్నుల డబ్బులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారో సమాధానం చెప్పాలని వారన్నారు.

మున్సిపల్ పాలకవర్గ సమావేశాలు కేవలం పత్రిక ప్రకటనలు, టీ బిస్కెట్లకు పరిమితం అవుతున్నదే తప్ప వచ్చినటువంటి డబ్బులు ఎక్కడ ఖర్చుపెడుతున్నారో, ఏ వార్డులో ఎంత ఖర్చు పెడుతున్నారో దేనికి ఖర్చు పెడుతున్నారో శ్వేత పత్రం విడుదల చేయాలని వారన్నారు. ఇటీవల కాలంలో పన్నుల రూపంలో వచ్చిన డబ్బును మున్సిపల్ కమిషనర్ వృధా పనులకు వాడుతున్నారని ఇందుకు బద్వేల్ పోరుమామిళ్ల బైపాస్ రోడ్ లో ఇరువైపుల మొక్కలు నాటి, ఆ మొక్కలకు కంచ వేయకపోవడంతో నాటిన రెండో రోజుకే వివిధ రకాల జంతువులు తినేసాయని, నీళ్లు పోసే నాథుడే లేకపోవడంతో చనిపోయాయని ఇది వృధా ఖర్చు కాదా అని వారు

ప్రశ్నించారు. ముఖ్యంగా బద్వేల్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వలసగా వచ్చి కొద్దిపాటి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తుంటే వారికి గాని వేలకు వేల రూపాయలు ఇంటి పన్నులు వేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఇంటి పన్నులు, ప్లాన్ అప్రూవల్ చార్జీలను తగ్గించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు

హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు%దీ%. అనిల్, ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, విజయరావు, నారాయణ, చంద్రపాల్,

జయపాల్, మహబూబ్ బాషా, పాండు, చెన్నయ్య, సాంసన్, దైవ దానం తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న

**పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో**





**జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి తో కలిసి నిర్వహించారు**

**హుస్నాబాద్, కోహెడ, ప్రతినిధి ఉదయం న్యూస్**

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
నేషనల్ హైవే సిద్దిపేట–ఎలుకతుర్తి పనుల్లో వేగం పెంచాలని బస్వాపూర్, పందిల్ల వద్ద భూ సేకరణ రెవెన్యూ అధికారులు అందిస్తారని నిర్ణిత కాల వ్యవధిలోపు పూర్తి చెయ్యాలి.
అర్ అండ్ బి హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ పనులలో ఎలక్ట్రికల్ లైన్ షిఫ్టింగ్, ట్రీ కటింగ్ వేగం పెంచాలని తెలిపారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ నిర్మాణం పూర్తి రోడ్ సేఫ్టీ మెథడ్స్ మరియు సైన్ బోర్డ్ సైతం పెట్టాలని తెలిపారు. హుస్నాబాద్ నుండి రామవరం 11.6 కిలోమీటర్ల రోడ్ నిర్మాణంలో 7.8 కిలోమీటర్ల ప్రోగ్రెస్ లో ఉందని మిగతా వాటిలో తాడిచెట్ల కట్టింగ్, మిషన్ భగీరథ పైప్ లైన్, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు.
అంతక్కపేట నుండి కొత్తకొండ రోడ్ పనులు,
న్యాక్ బిల్డింగ్ కోసం రెవెన్యూ అధికారులు భూ సేకరణ చేసి ఇంజనీర్ అధికారులకు అప్పగించాలనీ ఆదేశించారు.
పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో గ్రామపంచాయతీ భవనాలు పొట్ల పల్లి, బల్లు నాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి గ్రామాలకు భూ సేకరణ కోసం ఆయా తహసిల్దార్ ఎంపీడీవో ఇంజనీర్ జాయింట్ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అలాగే రెవెన్యూ అధికారులు భూ సేకరణ చేసి ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించాలి. నిర్మాణంలో ఉన్న జిపి భవన పనులు వేగంగా పూర్తి చెయ్యాలి. అంగన్వాడి సెంటర్ల కోసం భూమి లేని గ్రామాల్లో పాఠశాల ప్రాంగణం లో స్థలం సేకరణ చెయ్యాలని భూమి ఉన్న గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఎంపిడిఓ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి. సబ్ సెంటర్ భవనాలు మరియు పి ఎచ్ సి మైనర్ రిపేర్లు పూర్తి చెయ్యాలి.
మున్సిపల్ సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నిర్ణిత కాలం లో పూర్తి చెయ్యాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జంక్షన్ల అభివృద్ధి, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులలో వేగం పెంచాలని తెలిపారు.
ఇందిరమ్మ ఇళ్లు 100% గ్రౌండింగ్ కావాలని నిర్మాణంలో ఉన్న ఇల్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. పేమెంట్స్ లో ఎక్కడ కూడా పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేవరకు పర్యవేక్షణ చెయ్యాలి. అలాగే మున్సిపల్ లో సైతం ఇందిరమ్మ ఇళ్లలో పురోగతి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.
వ్యవసాయ శాఖ పంట నమోదు ప్రక్రియ 100% చెయ్యాలి. అలాగే యాసంగి విత్తనాలు పంపిణీ ప్రక్రియ వచ్చే నెలనుండి మొదలు పెట్టాలి. ఆయిల్ ఫామ్ సాగు కోసం మీకు నిర్దేశించిన లక్ష్యాన్ని రైతులను ప్రోత్సహించడం ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.
మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# హుస్నాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పలు పర్యటనలు:

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హుస్నాబాద్ మండలంలోని పందిల్ల స్టేజి వద్ద గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.
టమాటా పప్పు, పచ్చి పులుసు, గుడ్డు మాత్రమే వండారని పిల్లలకు పచ్చి పూలుసు పెడుతూ అనారోగ్యానికి గురిచేస్తారా వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త కామన్ డైట్ మెనూ వాడకుండా ఇష్టానుసారంగా పెడతారా ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. పిల్లలకు మెనూ ప్రకారం పెట్టలేదని యాక్షన్ తీసుకోవాలని డిఈఓ కీ ఫోన్ ద్వారా ఆదేశించారు. తక్కువ మంది పిల్లలు వచ్చారు, కూరగాయలు దొరకట్లేదు అని సాకులు చెబితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.
మండలం లోని పందిళ్ల గ్రామ అంగన్వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అంగన్వాడి లో పిల్లలకు అందించే సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లలకు సాంబారు గుడ్డు పెట్టినట్లు ఆయా కలెక్టర్ కి తెలిపారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలకు అందించే స్నాక్స్ టేస్ట్ చేశారు రోజు సరిపడినన్ని పెట్టాలని ఆయా ను ఆదేశించారు. బాలింతలకు అందించే బాలమృతం ఇతర సరుకులను చెక్ చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని బస్తీ దవాఖాన ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డిప్యూటిషన్ రద్దు వల్ల వెళ్ళారని డాక్టర్ లేక వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. డాక్టరు వచ్చేలా చూస్తానని రోగులకు మాత్రం ఓపికగా వైద్యం చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

# జీఎస్టీ తగ్గింపును ప్రజలందరూ వినియోగించుకోవాలి

**రాయచోటి, అక్టోబర్ 10:(ఉదయం ప్రతినిధి)**




కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే జిఎస్టి తగ్గింపును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. శుక్రవారం రాయచోటిలోని సాయి శుభ ఫంక్షన్ హాల్ లో జిల్లా వాణిజ్య పన్నుల శాఖ మరియు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ వస్తువులకు జీఎస్టీ తగ్గింపు పై సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం మరియు ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రభుత్వాలకు ఆర్థికంగా నష్టమైనప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా జిఎస్టి తగ్గింపు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఎలక్ట్రానిక్ వస్తువులైన ఫ్రిడ్జ్ మైక్రోవేవ్ ఓవెన్ టీవీలు వాషింగ్ మెషిన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సెల్ఫీ బూతు దగ్గర నిలబడి జిల్లా కలెక్టర్ సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టరేట్లో జిల్లా ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, మూడంచల గ్రామం మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. ఆసుపత్రుల సేవలు, రీ సర్వే, తదితర సేవలపై సమీక్షిస్తూ ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రులలో మందుల కొరత ఉండరాదని, ఈ-ఔషధీ లో మందుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ ఈ-పంట వివరాలు నమోదు చేసి పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ జరగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతుల పింఛన్లకు సంబంధించి అప్పీళ్ల పై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. మూడంచెల గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.వాణిజ్య దుకాణంలో జీఎస్టీ పై వివరాలు అడుగుతున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## బీసీ సంఘాలన్నీ జేపీసీగా ఏర్పడాలి... ఐక్యమత్యమే బీసీల ఐక్యత

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బిసి సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి తమ హక్కులను సాధించుకోవాలని. 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు సమిష్టిగా పోరాడుదమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ బీసీ భవన్ లో మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్లపై అమలు విషయంలో హైకోర్టు నిరాశ తీర్పు కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు..అన్ని రాజకీయ పార్టీలు బీసీల కోసం మద్దతుగా ఉండాలన్నారు. బీసీలు రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్తారు అని అన్నారు బీసీలకు అండగా ఉండవలసిన బిజెపి బిఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు బీసీలంతా పార్టీలకతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను నవ్వులపాలు చేసిందని అన్నారు..సమస్య పోరాడేందుకు బీసీ నేతలంతా ఐక్యమత్యంతో ఉండాలని ఐక్యమత్యమే.. బీసీల బలగం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

## రేవంత్ రెడ్డి అహంకార ధోరణితో బీసీలకు తీవ్ర నష్టం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బీసీ రిజర్వేషన్ లపై ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలతోనే హైకోర్ట్ స్టే విధించింది. గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు .
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో జీ.వో.నెం.9 ను శాస్త్రీయ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని బాసు హనుమంతు నాయుడు. అన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికల రిజర్వేషన్లు విషయంలో నిన్న హైకోర్టు స్టే పై ఒక ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో ప్రభుత్వ విధానం శాస్త్రీయంగా,సరిగ్గా లేదని బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీ వేదికగా మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఎమ్మెల్యే లు ఎన్నోసార్లు ప్రభుత్వానికి హితవు పలికారని,రేవంత్ సర్కార్ మాత్రం మా పార్టీ ఎమ్మెల్యేల సలహాలను,సూచనలను పెడచెవిన పెట్టడం వల్లే నేడు హైకోర్టులో స్టే విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతో పాటు అనేక హామీలను కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు కావస్తున్న బీసీ రిజర్వేషన్ల అమలు,వారికి ఇచ్చిన హామీల అమలులో తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్పా హామీల అమలులో ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి కనిపించడం లేదు అని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పిన రేవంత్ సర్కార్ మాటతప్పి ఢిల్లీకి పోయి ధర్నాల పేరుతో నాటకాలు ఆడారు అని అన్నారు.రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా చేయాల్సిన పోరాటాలను గల్లీలో చేస్తూ బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు.

## తెలంగాణలో పక్కదారి పడుతున్న సన్నబియ్యం.?

**మహారాష్ట్రకు భారీగా అక్రమ రవాణ?**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో పక్కదారి పడుతున్న సన్న బియ్యం కేజీకి రూ.10 నుండి రూ.15 ఇచ్చి లబ్ధిదారుల నుండి కొనుగోలు చేస్తున్న దళారులు
తెలంగాణలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇస్తున్న సన్నబియ్యం భారీగా అక్రమ రవాణాకు గురవుతున్నా కనీసం పట్టించుకోని అధికారులు.
మంథని, పెద్దపల్లి, గోదావరిఖని లాంటి బార్డర్ ప్రాంతాలలో మధ్యతరగతి లబ్ధిదారుల నుండి సన్నబియ్యం సేకరించి, మహారాష్ట్రలోని సిరోంచ ప్రాంతానికి తరలిస్తున్న దళారులు.మార్కెట్లో కేజీ ధర రూ.50 నుండి రూ.90 ఉన్నందున భారీగా పక్కదారి పడుతున్న సన్నబియ్యం.అధికారులు కనీసం పట్టించు కోవడంలేదని, స్మగ్లర్ల పైన నామమాత్రంగా కేసులు పెట్టి వదిలేస్తున్నారని ఆరోపణలు,ఇప్పటికైనా అధికారులు నిద్ర లేచి సన్నబియ్యం అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు.

## ఏసీబీకి చిక్కిన గ్రామ పంచాయతీ కార్యదర్శి?

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గంగాధర మండలం లోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ పై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ, అధికారులు దాడులు నిర్వహించారు.
పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటున్నట్టు ఫిర్యాదు రావడంతో, ఏసీబీ అధికారుల ఉచ్చులో చిక్కినట్లు ప్రాథమిక సమాచారం.
వివరాల్లోకి వెళితే:
ఒక వ్యక్తి దగ్గర మధురానగర్ గ్రామ పంచాయతీ సంబంధిత ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం డబ్బులు రూ.10,000 డిమాండ్ చేసినట్లు సమాచారం.
బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలియజేయగా, వారు ముందస్తు ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేసి కార్యదర్శిని లంచం స్వీకరిస్తున్న సమయంలో పట్టుకున్నారు.
అధికారిని అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యాలయం, శోధనలు నిర్వహిస్తున్నారు.
లంచం తీసుకున్న మొత్తం, సంబంధిత పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## తగ్గిన జిఎస్టి తో రేట్లను షాపు ముందు ప్రదర్శించాలి: కమిషనర్




**బేతంచెర్ల, ఉదయం న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం తాజాగా 2.0 సంస్కరణలో భాగంగా ఎలక్ట్రానిక్, గృహ ఉపకరణా వస్తువులపై జీఎస్టీ 28 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం జరిగిందని తద్వారా ఎలక్ట్రానిక్ గృహ ఉపకరణాలు వాటి ధరలు తగ్గాయని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం నాడు జీఎస్టీ 2.0 కు సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీవీలు, ఏసీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ మొదలగునవి జీఎస్టీ 18 శాతానికి తగ్గించబడ్డాయని షాపు యాజమానులు తగ్గించబడిన జీఎస్టీతో వస్తువుల ధరల పట్టికను తమ షాపు వద్ద ప్రదర్శించాలని వారికి తెలియజేశారు. అటు కాకుండా అధిక ధరలతో విక్రయిస్తే ఆ యొక్క షాపులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేస్తున్న పిఆర్టియు సంఘం నాయకులు.........

**ఉపాధ్యాయుడు పై దాడి హేయకరం.....**



**ఉదయం న్యూస్ చాగలమర్రి**

గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు ఉత్తమ ఉపాధ్యాయుడు అయిన బసవరాజుపై దాడి చేయడం హేయమైన చర్య అని పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ బి.రవీంద్రారెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి , ఆంజనేయరెడ్డి తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో అంకిత భావము కలిగిన ఒక మంచి ఉపాధ్యాయుడుగా అక్కడివారు పేర్కొంటున్నారు. అటువంటి ఉపాధ్యాయులపై దాడి చేయడం పట్ల పిఆర్టియు చాగలమర్రి మండల శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఉన్నది. దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో ఉపాధ్యాయుడికి రక్షణ కల్పించాలని విద్యా వ్యవస్థలో మితిమీరిన జోక్యం లేకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

## నూతన గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ను మర్యాదపూర్వకంగా కలిసిన గురురాజ్ దేశాయి

**నందవరం (ఉదయం న్యూస్ )**



ఎమ్మిగనూర్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనను నందవరం మండల దేశాయి నెట్వర్క్ అధినేత బిజెపి నాయకులు గురు రాజారావు శుక్రవారం రోజున గ్రామీణ పోలీస్ స్టేషన్ నందు కలిశారు. ఈ సందర్భంగా గురు రాజారావు చిరంజీవి తో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ ప్రాంతాల్లో ప్రజలకు మరియు సామాన్య ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో మట్కా క్రికెట్ బెట్టింగ్ మద్యం బెల్ట్ షాప్స్ రౌడీషీటర్ ను హెచ్చరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, మండల బిజెపి నాయకులు శివ, దానియేలు, మండల సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ ,తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో సమావేశం:

**అనంతరం మీడియా తోమంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కాంగ్రెస్ పార్టీ కి సంబంధించి ఎన్నికల్లో అందరినీ సంప్రదించిన తర్వాతనే అభ్యర్థి ఎంపిక ఉంటుంది.
జూబ్లీహిల్స్ లో అంజన్ కుమార్ యాదవ్ పోటీ చేయాలని భావించారు
ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం టికెట్ వేరే వాళ్ళకి కేటాయించింది.
ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, వివేక్, నేను వారి ఇంటికి వచ్చాం వారి భవిష్యత్ పై మాట్లాడం.
అంజన్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత.
రెండు సార్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడుగా పని చేశారు.
కరోనా సమయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి ఆయన కూడా కరోనా బారిన పడ్డారు.
హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి అంజన్ కుమార్ యాదవ్ పెద్ద దిక్కుగా ఉంటూ వస్తున్నారు.. వారి హయాంలో నగరంలో పార్టీ మరింత అభివృద్ధి చెందేలా ముందుకు పోతున్నాం.
ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్ణయం తీసుకుంది
జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.
ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారు
జూబ్లీహిల్స్ ఎన్నిక అంజన్ కుమార్ సారధ్యంలో జరుగుతుంది. ఆయన నేతృత్వంలో ముందుకు పోతున్నాం.
ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అంజన్ కుమార్ యాదవ్ తో మాట్లాడారు.
కంటోన్మెంట్ ఎన్నికల్లో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టి కాంగ్రెస్ ను గెలిపించారు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నీ గెలిపిస్తారు.
అంజన్ కుమార్ యాదవ్ ముందుండి ఎన్నికల్లో ఈ కార్యక్రమాలు తీసుకుంటారు
మా పార్టీ నియంతృత్వం కాదు..బయటికి స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి ఉంటుంది.
అంజన్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ లో గెలిచి ఉంటే మంత్రి అయ్యేవారు.
రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడమే మా నాడు లక్ష్యం
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అందరం కలిసి పని చేస్తాం.

# ఈ నెల 14న రాష్ట్ర బంద్!

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర బంద్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు.. రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధమైనవి, న్యాయబద్ధమైనవిగా పేర్కొన్నారు. దయజేసి దీనికి ఎవరూ అడ్డు రావొద్దని కోరారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన విద్యాశాఖ డైరెక్టర్



**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**

సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా సందర్శించారు. ఆయనతోపాటు నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ శ్రీశైలం తహసిల్దార్ శ్రీనివాసులు కళాశాలకు వచ్చారు. కళాశాల డైరెక్టర్ కళాశాల సందర్శనలో భాగంగా అధ్యాపకులతోనూ విద్యార్థినీ విద్యార్థులతోనూ వివిధ సమస్యల పైన చర్చించారు. కళాశాల మౌలిక వలసతులను గురించి చర్చించి కళాశాల అభివృద్ధికి తన వంతుగా ప్రయత్నిస్తానని అదేవిధంగా జిల్లాస్థాయిలో చేయగలిగినటువంటివి జిల్లా కలెక్టర్ గారికి జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్తానని తెలియజేశారు. కళాశాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పద్మ, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# బ్రెస్ట్‌లో కణితులు ఉంటే క్యాన్సర్ వచ్చినట్లేనా..

రొమ్ముల్లో క్యాన్సర్ ఉంటే కణుతులు ఉంటాయి. అయితే, కణుతులన్నీ క్యాన్సర్ అనుకోవచ్చా.. ఇవి ఎందుకొస్తాయి. దీనికి కారణాలు ఏంటో డాక్టర్ సుధా సిన్హా క్లినికల్ డైరెక్టర్ అండ్ మెడికల్ అంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజీ హెమటాలజీ, కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్ చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఫైబ్రోసిస్టిక్ మార్పులు.. హార్మోన్ల మార్పుల వల్ల మన బాడీలో మార్పులు వస్తాయి. వీటి కారణంగా రొమ్ముల్లో గడ్డలు ఏర్పడతాయి. దీనిని ఫైబ్రోసిస్టిక్ మార్పులు అంటారు. హార్మోన్ల మార్పుల వల్ల వచ్చే కణితుల వల్ల క్యాన్సర్స్ రావు. రొమ్ములు హార్మోన్ల మార్పులతో మారుతుంటాయి. ఈ రకమైన రొమ్ము గడ్డలు రొమ్ములోపల ఓ ముద్దలా కనిపిస్తాయి. తాకిన గడ్డలుగా ఉండొచ్చు. రొమ్ము కణితులు ప్రమాదకరం కానప్పటికీ, అవి ఇబ్బందిగా మారతాయి.

ఫైబ్రోడెనోమాస్.. ఇది మరో రొమ్ము కణితి. క్యాన్సర్ లేనిది. ఇవి రొమ్ములోని ముద్దలు. తాకినప్పుడు కదులుతాయి. అవి గుండ్రంగా ఉంటాయి. తాకినప్పుడు మృదువుగా అనిపిస్తాయి. ఈ కణితులు సాదారణంగా యువతుల్లో కనిపిస్తాయి. ముఖ్యంగా 20 ఏళ్ళ బాలికల్లో ఇవి సర్వసాదారణం నొప్పిలేని గడ్డలు కనిపిస్తే డాక్టర్స్‌ని కలవడం ముఖ్యమని గుర్తించండి.

**బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు..**

తిత్తి.. తిత్తి అనేది రొమ్ము కణజాలంలో ద్రవంతో నిండి ఉంటుంది. ఇవి రొమ్ములో గుండ్రంగా, అండాకారంలో ఉంటాయి. చిన్నగా ఉంటాయి. కొంతమందిలో పెద్దగా ఉంటాయి.. పరీయిడ్స్, హార్మోన్ల మార్పుల కారణంగా ఈ తిత్తులు ఏర్పడతాయి. మీకు దీని వల్ల నొప్పిగా ఉంటే మీరు మీ డాక్టర్‌ని కలవొచ్చు. తిత్తి వల్ల ఇబ్బంది ఉంటే డాక్టర్స్ వాటిని పరీక్షించి తొలగిస్తారు.

అడెనోసిస్.. ఇది తల్లిపాలను ఉత్పత్తి చేసే గ్రంథి కుంచించుకుపోయినప్పుడు వస్తుంది. దీని సైజుని పెంచి రొమ్ములో గడ్డలు ఏర్పడేలా చేస్తుంది. అలాగే మంచి కొవ్వు కూడా వస్తుంది. గ్రంథి కణజాలంలో ఈ తేడా ఎప్పుడూ క్యాన్సర్‌కి కారణం కాదు. మీ రొమ్ములు పెద్దగా ఉన్నట్లనిపిస్తే మీరు ట్రీట్‌మెంట్ కోసం డాక్టర్‌ని సంప్రదించొచ్చు. గాయాలు... రొమ్ముపై తాకిన గాయలు రొమ్ములో గడ్డలకి కారణమవుతాయి. గాయపడిన ప్రదేశంలో రక్తం గడ్డ కట్టడం, కణాలతో సమస్యలు వంటివి కారణాలు. ఇలా కనిపిస్తే వెంటనే ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. గడ్డలు కనిపిస్తే.. చాలా మంది రొమ్ములో గడ్డలు కనిపించినప్పుడు బాధపడతారు. డాక్టర్ దగ్గరికి వెళ్ళకముందే క్యాన్సర్ అని భయపడతారు. ఇలాంటివి మానసికంగా బలహీనపరిచి ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. అందుకే, రొమ్ములో గడ్డలని గమనిస్తే వెంటనే డాక్టర్‌ని కలిసి చెకప్ చేసి ట్యూమర్ ఏంటో తెలుసుకుని ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు.





# నెగటీవ్ ఎనర్జీ వస్తుంది..

ఇంటిని ఎలా పడితే అలా ఉంచొద్దు. దీని వల్ల కొన్ని నష్టాలు ఉంటాయి. అదే విధంగా, గుమ్మంలో కొన్ని వస్తువులు పెట్టకపోవడమే మంచిది. అవేంటో చూద్దాం. ఇంటి గుమ్మం లక్ష్మీని ఆహ్వానించే భాగమని చెప్పొచ్చు. అందుకే, ఇంటి ముందు భాగమైన గుమ్మాన్ని సరిగ్గా ఉంచాలి. అంతేకాకుండా, కొన్ని వస్తువులు పెట్టకుండా చూసుకోవాలి. లేదా వీటిని పెడితే చాలా నెగటీవ్ వైబ్రేషన్స్ వస్తాయి. మరి అలా గుమ్మం ముందు పెట్టకూడని వస్తువులు ఏంటో చూద్దాం. ఇంటి గుమ్మం ఎప్పుడు ఎప్పుడు కూడా వెలుగు ఉండాలి. చీకటి అస్సలు ఉండకూడదు. దీని వల్ల నెగటీవ్ ఎఫెక్ట్ వస్తుంది. ఎక్కువగా వెలుతురు ఉండేలా చూడండి. వీలైతే కొన్ని లైట్స్ పెట్టడం మంచిది. ఇంటి ముందు ముళ్ళు, ముళ్ళ చెట్లని పెట్టకూడదు. కాక్టస్, గులాబీ వంటి వాటిని పెట్టకపోవడం మంచిది. వీటి బదులు పూల మొక్కలు పెట్టొచ్చు. అయితే, గులాబీ మొక్కలు పెట్టకూడదు. వీటిని కూడా గుమ్మానికి ఎదురుగా కాకుండా పక్కన పెట్టాలి. అలానే, సాధారణంగా ఎండిన, వాడిపోయిన మొక్కలు పెట్టకపోవడం మంచిది. దీని వల్ల దురదృష్టం వస్తుంది. ఇంటి గుమ్మంలో, ముందు తలుపు దగ్గర అద్దాలు పెడతారు. ఇది నెగటీవ్ ఎనర్జీని తీసుకొస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, అద్దాలు, గాజు పదార్థాలు ఉండకుండా ముందు నుంచీ జాగ్రత్తగా ఉండాలి. అదే విధంగా ఇంటికి ఎదురుగా కత్తులు, గొడ్డల్లు, గునపాల వంటివి పెట్టకపోవడమే మంచిది. దీని వల్ల ప్రమాదాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని స్టోర్ రూమ్‌లో ఓ మూలన పెట్టేస్తే మంచిది.

విరిగిన వస్తువులని ఇంటి ముందు పెట్టడం అంత మంచిది కాదు. దీని వల్ల అశుభం. దీని వల్ల జీవితంలో సమస్యలు వస్తాయని పండితులు చెబుతారు. అయితే, అలా కాకుండా విరిగిన వస్తువులని ఎప్పటికప్పుడు పారేయడమో, పక్కన పెట్టడమో చేయడం మంచిది. అదే విధంగా, చాలా మంది చెప్పులని ఇంటి గుమ్మానికి ఎదురుగా పెడతారు. కానీ, అలా అస్సలు పెట్టకపోవడమే మంచిది. అందుకే గుమ్మానికి పక్కన పెట్టడం మంచిది. ఈ చెప్పులని ఎలా పడితే అలా పారేయకుండా ఓ స్టాండ్ తీసుకుని చక్కగా అమర్చాలి. చెత్తను ఇంటి గుమ్మంలో, తలుపు దగ్గర అస్సలు పెట్టొద్దు. ఇది అంతగా మంచిది కాదు. ఇది నెగటీవ్ ఎనర్జీని తీసుకొస్తుంది. అందుకే ఇంటి ముందు పెట్టకుండా వెనకాల పెట్టడం మంచిది. అదే విధంగా, చెత్తని కూడా ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మంచిది.







# మొటిమలు ఇబ్బంది పెడుతున్నాయా..

మొటిమలు..

సౌందర్యపరంగా అమ్మాయిలు, అబ్బాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే సమస్య ఇది. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య ఎక్కువగా ఇబ్బందిపెడుతుంది. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు మిమ్మల్ని అందవిహీనంగా మారుస్తాయి. మొటిమల సమస్యకు చెక్ పెట్టడానికి, చాలా మంది ఎక్స్‌టర్నల్ కేర్ మాత్రమే తీసుకుంటారు. అయితే ఇది మాత్రమే పరిష్కారం కాదు. మొటిమలను మాయం చేయడానికి.. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ చర్మ సమస్యలను నివారించాలంటే ముందుగా శరీరాన్ని బాగా హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. అదనంగా, రోజువారీ ఆహారంలో కొన్ని పోషకాలను చేర్చుకోవాల్సి ఉంటుంది. ఆ పోషకాలు ఏంటో, ఏయే ఆహారాల్లో ఎక్కువగా ఉంటాయో ఈ స్టోరీలో చూసేయండి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మం మంట, వాపును తగ్గిస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మంలో సెబమ్ స్రావాన్ని సాఫీగా ఉంచి.. మొటిమలు, ఓపెన్ పోర్స్‌ను నివారిస్తుంది. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని హైడ్రేట్‌గా, మృదువుగా ఉంచుతాయి. సాల్మన్, మారికేలా, సార్డినెస్, అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లు, ఆలివ్ నూనె, అవకాడోలో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి.

మీరు మొటిమల సమస్యతో బాధపడుతుంటే.. మీ డైట్‌లో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ రిచ్ ఆహారం కచ్చితంగా తీసుకోవాలి. ఈ టిప్‌తో పింపుల్స్ మాయం..! జింక్ రిచ్ ఫుడ్స్.. జింక్ చర్మంలో సెబమ్ ఉత్పత్తిని నియంత్రించి.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, చర్మంపై చికాకు, దురద వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. జింక్‌లో గాయాలను నయం చేసే గుణాలు పుష్కలంగా ఉంటాయి. జింక్ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. గుమ్మడికాయ గింజలు, శనగలు, చిక్కుళ్లు, నట్స్, తృణధాన్యాలు, పాల ఉత్పత్తులు వంటి ఆహార పదార్థాల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని మన డైట్‌లో చేర్చుకుంటే.. మొటిమలు, చర్మం మంట తగ్గుతుంది. యాంటీఆక్సిడెంట్స్.. యాంటీఆక్సిడెంట్లు మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. తద్వారా చర్మానికి నష్టం జరగకుండా, మొటిమలు రాకుండా ఉంటాయి. కెమికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించి, వాపులను తగ్గిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆహారాలలో ఈ యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. సిట్రస్ పండ్లు, స్ట్రాబెర్రీలు, కీవీ పండు, క్యాప్సికమ్, గ్రీన్ టీ, ముదురు ఆకుపచ్చ ఆకు కూరలు, ఆకు కూరల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ప్రో–బయోటిక్స్.. మన గట్ ఆరోగ్యంగా ఉండే.. చర్మమూ ఆరోగ్యంగా ఉంటుంది. గట్‌లోని మంచి బ్యాక్టీరియా, జీర్ణ ఎంజైమ్‌లు బ్యాలెన్స్‌లో లేనప్పుడు వాపు వస్తుంది. ఈ వాపులు మొటిమలు వంటి చర్మ సమస్యలను కూడా ప్రేరేపిస్తాయి. వీటిని నివారించాలంటే ప్రో–బయోటిక్ ఫుడ్స్ తీసుకోవడం చాలా అవసరం. సూక్ష్మపోషకాలను పెంచుతుం, ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల ఇన్ఫ్లమేషన్ తగ్గుతుంది, చర్మ సమస్యలను నివారించవచ్చు. పెరుగు, పచ్చళ్లు, మజ్జిగ, కిమ్చి, ఇతర పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ప్రో బయోటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, శరీరం హైడ్రేట్‌గా ఉండటే చాలా ముఖ్యం. చర్మం హైడ్రేట్‌గా ఉంటే.. సెబమ్ స్రావం అదుపులో ఉంటుంది. తద్వారా మొటిమలను నివారించవచ్చు. మీ డైట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారం పదార్థాలను ఎక్కువగా తీసుకోండి. కీరా, పుచ్చకాయ, కమల, సెలరీ వంటి ఆహార పదార్థాలను తీసుకోండి. వీటిలో పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి.

# రంధ్రాలు పోతాయి..

ముఖంపై రంధ్రాలు ఉంటే వాటిని కనిపించకుండా ఉండేందుకు కొంతమంది మేకప్ కన్సీలర్, ఫౌండేషన్ రాస్తుంటారు. అలాంటివి రాయడం వల్ల ఆ రంధ్రాల్లో ఈ ఫౌండేషన్స్ ఉంటుంది. అది సమస్యని పెద్దగా చేస్తుంది. అలా కాకుండా నేచురల్‌గా రంధ్రాలను తగ్గించేందుకు కొన్ని టిప్స్ వాడాలి. వాటి వల్ల సమస్య తగ్గుతుంది. రంధ్రాలు రావడానికి కారణాలు ఉన్నాయి. వాటిలో కొన్నీ డీహైడ్రేషన్, కెమికల్స్ ఎక్కువగా వాడడం, హార్మోన్స్ ఇన్‌బ్యాలెన్స్, ఒత్తిడి ఆందోళన, పోషకాహార లోపాలు ఇలా చాలా కారణాలు ఉన్నాయి. వీటన్నింటికి ఖరీదైన ట్రీట్‌మెంట్ బదులు కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో చూడండి.

వాడే విధానం.. ముందుగా చెప్పిన పదార్థాలన్నీ ఓ గిన్నెలో వేసి బాగా కలిపి ముఖానికి అప్లై చేసి గుండ్రంగా మసాజ్ చేయాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. ఇలా చేయడం వల్ల చర్మ రంధ్రాల్లో ఉన్న మురికి, మృతకణాలు బయటకొస్తాయి. ఇలా వారానికి రెండు, మూడు సార్లు చేస్తే రంధ్రాలు తగ్గుతాయి.





దోసకాయ రసం 4 చెంచాలు, రోజ్ వాటర్ 2 స్పూన్లు. ముందుగా రోజ్ వాటర్, దోసకాయ రసం రెండింటినీ గిన్నెలో బాగా మిక్స్ చేసి ముఖంపై అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే ముఖంపై ముడతలు తగ్గి రంధ్రాలని కూడా తగ్గిస్తాయి. యవ్వనంగా ఉంటారు. శనగపిండి 1 చెంచా, పసుపు పావు చెంచా, పెరుగు 2 చెంచాలు, ఆలివ్ ఆయిల్ 1 చెంచా, వాడే విధానం..

ముందుగా శనగపిండి, పసుపు, ఆలివ్ ఆయిల్ పెరుగుతో కలిపి ఓ గిన్నెలో మెత్తగా పేస్టులా చేయాలి. మీ ముఖాన్ని చక్కగా క్లీన్ చేసి 20 నిమిషాల పాటు అలానే ఉండి ఆ తర్వాత ముఖాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. తర్వాత చల్లని నీటితో క్లీన్ చేయాలి. శనగపిండి చర్మ రంధ్రాల్లో మలినాలని తొలగిస్తుంది. పసుపులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లని దూరం చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని మృదువుగా, రంధ్రాలను తగ్గిస్తుంది. ముందుగా పెరుగులో శనగపిండి కలిపి 15 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత నెమ్మదిగా నీరు చల్లి వేళ్ళతో మృదువుగా మసాజ్ చేసి క్లీన్ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు మాత్రమే చేయాలి.

# పేలను తరిమి కొట్టేయండి

స్కూల్, కాలేజీ పిల్లలు ఎదుర్కొనే పెద్ద సమస్య పేలు. ఎక్కడ్నుంచి వస్తాయోగానీ పిల్లల తలల్లోకి కుప్పలుగా పేలు చేరతాయి. పేలు కారణంగా విపరీతమైన దురద ఇబ్బందిపెడుతుంది. దీంతో హెయిర్ ఫాల్ సమస్య కూడా ఎక్కువవుతుంది. పేలను వెతికి తీయడం అమ్మలకు పెద్ద సమస్యే. ఇవి ఒక పట్టాన వదలవు. పేల దువ్వెనతో దువ్వినప్పుడు కాస్త తగ్గుతాయి కానీ, వాటి గుడ్లు మళ్లీ కొన్ని రోజులకే పేలుగా మారతాయి. పేల సమస్యను నివారించడానికి మార్కెట్‌లో షాంపూలు, ఆయిల్స్ ఉన్నా.. వాటి కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. పేల సమస్యను చెక్ పెట్టడానికి సులభమైన ఇంటి చిట్కాలు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

ఈ నూనెతో చెక్ పెట్టండి..

పావు లీటరు కొబ్బరి నూనె, కప్పు వేప గింజలు తీసుకోవాలి. కొబ్బరినూనెను సన్నని సెగపై 20 నిమిషాలు వేడి చేయాలి. ఆ తర్వాత పొయ్యి మీద నుంచి దించి.. నూనె వేడిగా ఉన్నప్పుడే వేప గింజలు వేసి వారం రోజుల పాటు కదపకుండా అలాగే ఉంచాలి. ఆ తర్వాత దాన్ని తలకు అప్లై చేసుకొని గంట తర్వాత తలస్నానం చేయాలి. వారానికోసారి ఇలా చేస్తుండాలి. ఇలా చేస్తే.. నాలుగు నుంచి ఐదు వారాల్లోనే తలలో పేలు తగ్గుతాయి. ఈ నూనెను ఒకసారి తయారుచేసుకుంటే ఆరు నెలల వరకు ఉపయోగించుకోవచ్చు. వేప గింజలను నూనెలో అలాగే ఉంచాలే తప్ప వడకట్టకూడదు. యాపిల్ సైడర్ వెనిగర్ పేల సమస్యకు ఎఫెక్టివ్ చెక్ పెడుతుంది. అరకప్పు యాపిల్ సిడార్ వెనిగర్‌లో రెండు కప్పుల నీళ్లు కలిపి జుట్టుకు పట్టించండి. పదినిమిషాల తర్వాత దువ్వండి. ఇలా చేస్తే.. పేలు బయటకు వచ్చేస్తాయి. ఇలా వారానికి రెండు మూడుసార్లు చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.





పేలను తరిమికొట్టడానికి వెల్లుల్లి అద్భుతంగా పని చేస్తుంది. ముందుగా కొన్ని వెల్లుల్లి రెబ్బలను మెత్తగా నూరి, దానికి కాస్త నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మునివేళ్లతో సున్నితంగా మర్దన చేయాలి. దీన్ని అరగంట సేపు ఉంచి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఆ తర్వాత చిక్కుదువ్వెనతో దువ్వాలి. అప్పుడు పేలు మొత్తం రాలిపోతాయి. వేపాకు మెత్తగా నూరి.. అందులోకి రెండుచుక్కలు ఆలివ్ ఆయిల్ కలిపి.. జుట్టు కుదుళ్లకు పట్టించాలి. గంట తర్వాత స్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. పేలు మాయం అవుతాయి. బాదం, కొబ్బరి నూనెను డబుల్ బాయిలర్ మెథడ్ లో వేడి చేయండి. గోరువెచ్చని నీళ్లతో.. తలకు పట్టించి పొద్దున్నే తలస్నానం చేసి, దువ్వెనతో దువ్వాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తుండడం వల్ల తలలో పేలు చేరకుండా ఉండడమే కాకుండా, జుట్టుకు మెరుపు వస్తుంది. జుట్టు కుదుళ్లు బలంగా ఉంటాయి. ఆలివ్‌నూనె.. ఇది జుట్టుకి పోషణ అందించడమే కాదు, పేల సమస్యకీ పరిష్కారం చూపిస్తుంది. ఆలివ్ నూనెని తలకు బాగా పట్టించి... కాసేపయ్యాక దువ్వి చూడండి. ఇలా వారానికి మూడు సార్లుచేస్తే.. పేలు మాయం అవుతాయి.

# కాళ్ల పగుళ్లు ఎందుకొస్తాయో తెలుసా..?

కాళ్ల పగుళ్లను దాచుకుంటున్నారా.. ఇది మీ సమస్యకు పరిష్కారం అనుకుంటున్నారా.. ఒకవేళ మీ సమాధానం అవును అంటే.. మీ తప్పు చేస్తున్నట్లే. పగిలిన పాదాలను ఎదుటివారికి కనపడకుండా దాచుకోవడం కంటే.. ఆ సమస్యకు పరిష్కారం కనుక్కోవడం చాలా ముఖ్యం. కొందరిలో కాళ్లమీద పగుళ్లు చాలా లోతుగా ఏర్పడి నొప్పిని కలిగిస్తుంటాయి. మరీ ముఖ్యంగా మడమల మీద ఈ పగుళ్లు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. అసలు కాళ్ల పగుళ్లు ఏర్పడటానికి కారణాలు ఏమిటి, వీటిని ఎలా నివారించాలో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

చర్మం పొడిబారితే.. చర్మం పొడిబారితే..

పొడి చర్మం కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాదాల చర్మం పొడిగా ఉంటే.. స్థితిస్థాపకత, వశ్యతను కోల్పోతుంది, చివరికి మడమల పగుళ్లకు దారితీస్తుంది.

తరచుగా ఓపెన్ బ్యాక్, హై హీల్స్ ధరించే మహిళలకు పాదాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. పాదాలపై స్ట్రెస్ పెరిగితే.. కాళ్ల పగుళ్లు వచ్చే అవకాశం ఉంది. పాదల పగుళ్లను నివారించానికి, సౌకర్యంగా ఉండే చెప్పులు వేసుకోవడం మేలు.





వయసు పెరిగే కొద్దీ చర్మం తేమతోపాటు స్థితిస్థాపకతను కోల్పోతుంది. దీని వల్ల మీ ముఖం, మెడ మాత్రమే కాదు.. మీ మడమలు కూడా ఎఫెక్ట్ అవుతాయి. దీని కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పాడతాయి.?

తేమ లేకపోతే.. మీ పాదాలను మాయిశ్చరైజ్ చేయకపోతే.. పొడిగా మారతాయి, పగుళ్లు ఏర్పడతాయి. ముఖ్యంగా స్నానం చేసిన తర్వత.



మీరు ఎక్కువసేపు నిలబడినా, నడిచినా పాదాలపై ఒత్తిడి పెరుగుతుంది. దీని కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగానూ కాళ్ల పగుళ్లు వచ్చే అవకాశం ఉంది. దయా బెటిస్, థైరాయిడ్ సమస్యలు, సోరియాసిస్ వంటి సమస్యలు ఉన్న వ్యక్తులకు పాదాల పగుళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంది.

మీ పాదాలను శుభ్రంగా ఉంచుకోండి.పాదాల పగుళ్లను నివారించడానికి.. మీ కాళ్లను గోరువెచ్చటి నీటిలో కాస్తంత ఉప్పు వేసి కాళ్లను కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి, శుభ్రంగా కడుక్కోవాలి. అనంతరం పొడిక్లాత్‌తో తడి లేకుండా తుడవాలి. రాత్రి పడుకునేముందు పాదాల పగుళ్లకు వెన్న లేదా వ్యాజిలిన్ రాస్తే మృదువుగా అవుతాయి. రాత్రి పడుకునేముందు పాదాల పగుళ్ల పక్కబట్టలకు అంటకుండా సాక్స్ లేదా పాత దుప్పటి వేసుకోవచ్చు. తేనె మంచి యాంటీసెప్టిక్. తేనెలో నిమ్మరసం కలిపి పాదాలకు రాయడం వల్ల మంచి రిజల్ట్స్ ఉంటాయి.



రాత్రి కొబ్బరినూనెను రాసి ఉదయం రుద్ది కడగాలి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబియల్ గుణాలు పగుళ్లను తగ్గిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.




# మాస్ జాతర నుంచి మరో పాట

ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.



# లోక సినిమాతో హిట్ సాధించిన కళ్యాణి

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉ।నితి। కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.




# కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం

సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం. నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్




బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# కాంతారా మూవీ అద్భుతంగా ఉంది


## కేంద్రమంత్రి కుమారస్వామి కితాబు



కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 సినిమా చూసిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రశంసల జల్లు కురిపించారు.

కాంతార చిత్రాన్ని తన సతీమణి అనిత కుమారస్వామితో కలిసి న్యూఢిల్లీలో వీక్షించిన కుమారస్వామి.. సినిమా చూసిన అనంతరం ఆయన తన సంతోషాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంతార: చాప్టర్ 1 చిత్రాన్ని అద్భుత కళాఖండంగా అభివర్ణించారు. కాంతార అనేది కన్నడ అస్థిత్వాన్ని గొప్పగా అద్భుతంగా ఆవిష్కరించిన వేడుక. ఇది మన సాంస్కృతిక సారాన్ని హృదయాన్ని హత్తుకునే విధంగా, అత్యంత వాస్తవికంగా చిత్రీకరించింది. ఈ సినిమా తనను విపరీతంగా ఆకట్టుకుందని తెలిపాడు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు రిషబ్ శెట్టితో పాటు చిత్ర బృందానికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపాడు. 2022లో సంచలనం సృష్టించిన 'కాంతార' చిత్రానికి ఇది ప్రీక్వెల్‌గా వచ్చింది. 8వ శతాబ్దంలో కదంబుల రాజ్యం కాలంలో జరిగే ఈ కథలో 'కాంతార' గిరిజన తెగ వారి భూమిని ఈశ్వరుడి పూదోటను అక్కడి దైవిక రహస్యాలను కాపాడడం చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రంలో రిషబ్ శెట్టితో పాటు రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా అక్టోబర్ 2న థియేటర్లలో విడుదలై అన్ని భాషల్లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది.

# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,